ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం

విశాలాంధ్ర-పలాస: మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ అటవీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల జాతీయ హరిత దళం క్లబ్, జూనియర్ రెడ్‌క్రాస్ క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ అడవులు భూమికి ఊపిరితిత్తులు, అడవులు భూమికి ఆక్సిజన్ అందించే జీవనాడులు అటువంటి వాటిని యాదేచ్ఛగా నరికి వేస్తూ మానవుడు తన భవిష్యత్‌ను తానే బలి పెట్టుకుంటున్నాడని అన్నారు. అడవులు నశిస్తే భూమి ఉష్ణోగ్రత పెరిగి మంచు ఖండాలు కరిగి సముద్ర తీర ప్రాంతాలు నీట మునగడం వల్ల కొన్ని కోట్ల మంది నిరాశ్రయులవుతారని అన్నారు. అడవులను పరిరక్షిస్తూ వాటిని సమృద్ధిగా పెంచవల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, ఆరోగ్యవంతమైన ప్రజలు కోసం అడవులు అనేది ఈ ఏడాది ఇతివృత్తం అని అన్నారు. విద్యార్థులు వేసిన చిత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.వైకుంఠరావు, ఎస్టీసి క్లస్టర్ కోఆర్డినేటర్ కొయ్యల శ్రీనివాసరావు, సిబ్బంది రమణా రావు, పద్మలోచనం, జనార్ధనరావు, పద్మ, శివప్రసాద్, యామిని, క్రిష్ణవేణి, బీమ్‌శంకర్, అరుణకుమారి, చిన్నారావు, కిశోర్, రాజేశ్వరి, విష్ణుఆచారి, మోహనరావు, రవితేజ, కోటేశ్వరరావు, తులసిరాణి, సునీల్‌లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

విశాలాంధ్ర-మందస : మండలం బిన్నలమధనాపురం సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పలాస నుంచి ప్రయాణీకులతో బయలుదేరిన ఆర్టీసి బస్సు ఇచ్ఛాపురం వెళ్తుండగా బిన్నలమదనాపురం వద్ద ఆగి ఉన్న లారీని ఢీ కొన్నది. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ కూడా ఆర్టీసి బస్సును ఢీకొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో ఆర్టీసి బస్సు డ్రైవరు కె.రమణ, కండక్టర్ ఉమామహేశ్వరరావులతో పాటు ప్రయాణీకులు బి.కుమారి, బి.మేనక, జి.మీనాక్షిలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రాథమిక చికిత్స కోసం 108లో హరిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో ఆర్టీసి బస్సు డ్రైవరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బస్సు ప్రమాదానికి గురైన సమయంలో డ్రైవరు, కండక్టర్‌తో పాటు ఐదుగురు ప్రయాణీకులున్నట్లు సమాచారం. అయితే వెనుక నుంచి వచ్చిన లారీ ఆర్టీసి బస్సును ఢీ కొన్న సంఘటనపై మందస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : క్రీడలతో విద్యార్థులకు ఉజ్వలభవిష్యత్ లభిస్తుందని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ అన్నారు. నెల్లూరు జిల్లా కావలి డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 17, 18, 19వ తేదీల్లో జరిగిన 7వ రాష్ట్రస్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో తృతీయస్థానం సాధించిన క్రీడాకారులను కలెక్టర్ సోమవారం రాత్రి తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రపంచస్థాయి గుర్తింపు లభిస్తుందని ఆటలతో పాటు చదువుల్లోనూ రాణించి భవిష్యత్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఉత్తమ క్రీడాకారులుగా ఎంపికైన ముంత గాయత్రి, సింగూరు నందినిలను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీకాకుళం బాల్ బ్యాడ్మింటన్ సంఘం సహాయకార్యదర్శి, శిక్షకుడు ఎం.మధుసూధనరావు, స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు, అబ్దుల్ కలామ్ ఐడియాలజీ మిషన్(ఎయిమ్) సానివాడ యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు రుప్ప నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : బాధిత కుటుంబాల వారికి అండగా ఉంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన పోలీసు ఉద్యోగల కుటుంభా సభ్యులకు ప్రభుత్వం నుంచి మంజూరైన నగదు చెక్కులను మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అందజేశారు. శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన పోలీసు కానిస్టేబుల్ కె.వి.రామకృష్ణ చుక్కారావు, అప్పలనాయుడు రహదారి ప్రమాదంలో మరణించిన పోలీసు కానిస్టేబుల్ ఎస్. మల్లేశ్వరరావుల కుటుంబసభ్యులకు ప్రభుత్వం నుండి మంజూరైన కార్పస్ ఫండ్ ప్రకారం ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలు నగదు చెక్కులను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ కుటుంబ నేపథ్యం, పిల్లలు చదువు తదితర అంశాలపై చర్చించి, మీకు మీ కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళల అండగా ఉంటుందని పేర్కొన్నారు.

దళిత ఎమ్మెల్యేపై దాడికి ఖండన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : అసెంబ్లీ సాక్షిగా దళిత ఎమ్మెల్యే సుధాకర్ బాబుకు తిడుతూ, దాడి చేయడంపై సంతబొమ్మాళి మండలం దళిత నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా సంతబొమ్మాళి పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు, దళిత సంఘం నాయకులు కూరాకుల అప్పారావు, వీస పాపారావు లు మాట్లాడుతూ, వైఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, దళితుల పట్ల అత్యధిక గుర్తింపు ఇస్తూ, దళితులను గౌరవించడం ఓర్వలేక తెలుగుదేశం పార్టీ నాయకులు సుధాకర్ పై దళితులను పేరుతో అవమానం చేయడం సభ కాదని వారన్నారు. రాబోవు ఎన్నికల్లో దళితుల ఐక్యమత్యాన్ని చాటి చెబుతామని వారన్నారు. గేదెలు చంద్రరావు, కురాకుల సుబ్బారావు, దువ్వాడ ప్రసాద్, బమ్మిడీ రమేష్, యడ్ల లోకనాద్, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

పందుల బెడద నుంచి పంటలను కాపాడండి

అధికారులకు రైతులు మొర

విశాలాంధ్ర-సోంపేట : ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి సాగు చేస్తున్న పంటలపై ముఖ్యంగా అడవి పందులు నిత్యమూ నష్టాన్ని కలిగిస్తూ వ్యవసాయానికి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని సోంపేట మండలం టి.శాసనాం గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామంలో మంగళవారం డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి, సహాయకులు పొట్టి వ్యాస్, సలహామండలి సభ్యులు వెదుళ్ల మాధవరావు, తదితరుల వద్ద రైతులు తమ గోడు వినిపించారు. రబీలో సాగు చేస్తున్న పంటలను అడవి పందులు బాగా నష్టపరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి నర్సింహమూర్తి పలు సూచనలు చేశారు. ఆకులు కంటకాలు ఉండే నూనె గింజలతోపాటు కుసుమ పంటలను సాగు చేయడం ద్వారా కొంత మేర జంతువుల నష్టాల నుంచి గట్టెక్కగలమని అన్నారు. ఆదాయం కూడా బాగా ఉంటుందని పేర్కొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతోనే రైతుకు అధిక లాభాలు

విశాలాంధ్ర-నరసన్నపేట/సారవకోట: సేంద్రియ వ్యవసాయంతోనే రైతులు అధిక లాభాలు సాధించవచ్చని నియోజకవర్గంలోని సారవకోట మండలం, కేలవలస యూనిట్ పద్మపురం గ్రామ రైతు, రావాడ మోహన్‌రావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 2022వ సంవత్సరం నుండి ప్రకృతి వ్యవసాయశాఖ, ఐసిఆర్పి, బి.ఈశ్వరమ్మ సలహాలతో తనకున్న 15ఎకరాల్లో జీడి, మామిడి, సపోటా, జామి, కాకర, సారకంద, బంగాళాదుంపలు, ఉల్లి, దొండ, బొప్పాయి, కొబ్బరి పంటలు పండిస్తున్నానని తెలిపారు.

23న సేవ్ జర్నలిజం డే

విశాలాంధ్ర-శ్రీకాకుళం : మీడియాపై పెరుగుతున్న దాడులు,వేధింపులకు నిరసనగా, దేశవ్యాప్తంగా 'సేవ్ జర్నలిజం 'పేరుతో జర్నలిస్టులు ప్రదర్శనలు నిర్వహించాలని ఐజేయూ పిలుపునిచ్చింది. స్వాతంత్ర్య పోరాట యోధులు భగత్సింగ్, రాజగురు, సుఖదేవ్ ఉరికంబాలకు ఊపిర్లు ఇచ్చిన మార్చి 23వ తేదీన రాజధాని కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు నగర పాలక సంస్థ ఎదుట గాంధీ విగ్రహం దగ్గర ఉదయం పది గంటలకు కార్యక్రమం జరుగుతున్నట్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతాడ అప్పలనాయుడు, మహరణా ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ అనుబంధ సంఘాలు కూడా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు ప్రధాన వక్తగా హాజరవుతారని తెలిపారు.

రాజకీయ, వారసత్వ లేని వ్యక్తిని గెలిపించినందుకు గర్వపడుతున్నాం : ఎంజీఆర్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన ముగ్గురు అభ్యర్థుల అభినందన సభలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవిందరావు, ఎటువంటి వారసత్వ రాజకీయ నేపథ్యం లేని సేవా భావం కలిగిన వ్యక్తులను నిలబెట్టి అఖండ విజయం సాధించినందుకు దోహదపడిన మాజీ ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతియ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్సీలగా గెలుపొందిన సభ్యులను మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి నియోజకవర్గ సమస్యలు, పార్టీ స్థితిగతులను అధినేతకు ఎంజీఆర్ వివరించారు. అనంతరం గన్నవరం విమానాశ్రయంలో మరోసారి కలిశారు.

వైఎస్ఆర్ భీమా పంపిణీ

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డు సూదికొండ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవరు ప్రశాంత్ ఇటీవల మృతి చెందారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. అతనికి సంబంధించిన వైఎస్ఆర్ బీమా మొత్తం లక్ష రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయగా తక్షణ సహాయం కింద మంగళవారం మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం కౌన్సిలర్ శిష్టు బృందావతి గోపి చేతుల మీదుగా అందజేశారు. మిగిలిన నగదును మృతిని భార్య ఖాతాలో 90వేత రూపాయలు జమ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఎర్రమ్మ, వాలంటీర్లు జమున, వైసీపీ నాయకులు బగాది సింహాచలం, సారధి, సింహాచలం, సారధి, చిన్నలు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమంతో పౌష్టికాహారం అందజేయటం జరుగుతుందని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరావు అన్నారు. ఆయన మంగళవారం మండలంలోగల లఖందిడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. వారంలో 5 రోజుల పాటు ఉడికించిన గుడ్లు, 3 రోజులు చెక్కీ మరో 3 రోజులు మంగళ, గురువారం, శనివారాల్లో రాగి జావ అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బమ్మిడి గణపతిస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కోటబొమ్మాళి మేజర్ పంచాయితీలో జగనన్న గోరుముద్దలో భాగంగా పిల్లలందరికీ పౌష్టికాహారం అందించడం కోసం రాగి జావను స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మరియు 123 వార్డుల చిన్నపొందర వీధిలో, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో సర్పంచ్ కాళ్ళ సంజీవరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తమ్మ తల్లి చైర్మన్ బోయిన మాధవి కృష్ణారావు, ఒకటో వార్డు రాజాపు లక్ష్మి, రెండో వార్డ్ నెంబర్ బెవర.కృష్ణారావు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఇర్రి. చిరంజీవి, స్కూల్ చైర్మన్‌లు బోయిన సురేష్, పండిత. గోవిందరావు, సత్యసాయి బాబా సేవ సమితి ట్రస్ట్ సభ్యులు మరియు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గలో : ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించాలని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మంగళవారం పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించేలా ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి రాగి జావా పంపిణీ కార్యక్రమం చేపట్టారని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో : పల్లిసారథి ఎంపిపి

పాఠశాలలో ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాగి జావా పిల్లలకు ఎంతో ఆరోగ్యవంతైన పోషక ఆహారం అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు క్రిష్టారావు, సైనిక సొసైటీ అధ్యక్షులు ఆనంద రావు, జిల్లా సంస్కృతిక విభాగం అధ్యక్షులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

పోలాకిలో : జగనన్న గోరుముద్ద లో మరో పోషకాహారం గోరుముద్ద ప్రారంభించినట్లు మండల పరిషత్ ముఖ్య సలహాదారులు ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు అన్నారు. చిడీవలస ప్రాథమిక పాఠశాలల్లో బడి పిల్లలకు ఉదయం పూట (మంగళవారం, గురువారం, శనివారం) రాగి జావ కార్యక్రమంలో మాట్లాదారు. ఈ కార్యక్రమం మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉరజాం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ కనితి సత్తిబాబు ఆధ్వర్యంలో గోరుముద్ద కార్యక్రమం కొనసాగింది. వైస్సార్ ఆసరా మూడవ విడత నగదు పంపిణీ వారోత్సవాలు ఉరజాం గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

సరుబుజ్జిలిలో : విద్యార్థికి చదువు ఎంత

ముఖ్యమో, చదువుతో పాటు ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం, మరి విద్యార్థి ఆరోగ్యాంగా ఉండాలంటే, పోషకాలు పుష్కలంగా లభించే ఆహారం అంతే ముఖ్యం. రొట్టవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం రాగి జావ (మాల్ట్) 280మంది విద్యార్థులకు పంపిణీ చేసే కార్యక్రమం ప్రారంబించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది, సర్పంచ్ ప్రతినిధి మూడడ్ల రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ హరీష్, పి.యమ్.సీ చైర్మన్ బెవర రాజేశ్వరి పాల్గొన్నారు. మధ్యాహ్నం బోజన పథక నిర్వాహకులు ద్వారా వారంలో మూడు రోజులు రాగి జావా పంపిణి చేయనున్నట్లు తెలియచేసారు. ఈకార్యక్రమంలో విద్యార్థిని, విద్యారులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో : మండలంలో వివిధ అంగన్‌వాడి కేంద్రాల్లో, జగనన్న గోరుముద్ద

కార్యక్రమం ఆయా పంచాయతీల ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఇందులో భాగంగా పాలతలగం పంచాయతీలో సర్పంచ్ ప్రతినిధి నెక్కిట్ల నరేష్, అట్టాడ అప్పలనాయుడు, మేఘవరం పంచాయతీలో సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి సూరాడ రాజారావు, నౌపడాలో సర్పంచ్ పిలక బృందావతి రవికుమార్, మరువాడ పంచాయతీ లో సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు, జగనన్న గోరుముద్దలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో రాగి మాల్టను సరఫరా చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే బోరుభద్ర పంచాయతీలో సర్పంచ్ బసకల లక్ష్మీకాంతం లక్ష్మయ్య, ఎంపీటీసీ చింతాడ చిన్నారావు, జగన్నాధపురం పంచాయతీలో సర్పంచ్ జోగి రాములమ్మ, సంతబొమ్మాళి పంచాయతీలో సర్పంచ్ కళింగ పట్నం లక్ష్మీ అప్పారావు, ఎంపీటీసీ దూబ లక్ష్మీ వేణుగోపాల్ రాజ్, రంకుహనుమంతు పురం పంచాయతీలో సర్పంచ్ ఎన్ని మన్మథరావు రాగి మాల్ట్ సరఫరాను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో, ఆయా అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

సోంపేటలో : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ

పాఠశాలలకు పిల్లలకు అందిస్తున్న రాగిజావతో బోలెడన్ని ప్రయోజనాలు ఉంటాయని సోంపేట జెడ్పీటిసి సభ్యురాలు తడక యశోద పేర్కొన్నారు. పలాసపురం జెడ్పీ హైస్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని ఆమెప్రారంభించారు. ప్రస్తుత కాలంలో వైద్యంలో రాగిజావ ప్రధాన ఆహారంగా నిలిచిందన్నారు. బాల్యం నుంచి రాగిజావను సేవించడం ద్వారా ఆరోగ్యానికి అవసరమైన ప్రొటీన్లు, విటమిన్లు శరీరానికి అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తడక జోగారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కవిటిలో : మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్దలో భాగంగా విద్యార్థులకు రాగిజావను అంద

జేశారు. ఈ సందర్భంగా జగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్, కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎంఈఓ. ధనుంజయ మజ్జి, దూగాన పుట్టుగ పంచాయతీ మునిపుట్టుగలో సర్పంచ్ దూగాన భద్రాచలం,బోరివంక లో సర్పంచ్ శ్రీరాంప్రసాద్, హెచ్ఎం ననవల రామకృష్ణ, మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఎంఎస్ చైర్మన్ దేవరాజు సాహు చేతులమీదుగా రాగిజావను విద్యార్థులకు అందజేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న సంస్కరణలు చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారం చేర్చి అందజేస్తున్నారని అన్నారు. వారానికి 3 రోజుల పాటు బడి పిల్లలకు ఉదయం పూట రాగి జావ అందించే కార్యక్రమంకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పిఎంసి చైర్మన్లు, వైఎస్ఆర్పి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : బాల బాలికలకు పౌష్టికాహారం అందించి విద్యార్థులు చదవడానికి మరింత ఉత్సాహాన్ని కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని జడ్పిటిసి సభ్యులు బెండి

గోవిందరావు అన్నారు. మంగళవారం జగనన్న గోరుముద్దలో భాగంగా రాగి సంకటని ప్రారంభించి తొగరం పాఠశాలలో విద్యార్థులకు అందించి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యార్థిని విద్యా ర్థులకు జగనన్న గోరుముద్దలో భాగంగా "రాగి జావా" పంపిణీ చెయ్యడం జరుగుతుంది ఎంపీపీ ప్రతినిధి, మండల వైఎస్ఆర్పి అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ్ మూర్తి తెలియచేసారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలన్న భావంతోనే ఇలాంటి మంచి కార్యక్రమాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన ముందుకు తీసుకొస్తు న్నారని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎం రేణుక అన్నారు. ఎంఈఓ డి రామారావు, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాతపట్నంలో : శ్రీకాకుళం జిల్లా

పాతపట్నం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్) లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న గోరుముద్దలో భాగంగా విద్యార్థులకు అదనపు పౌష్టికాహారం అందించేందుకు రాగి జావ (రాగి మాల్ట్)ను వైస్ ప్రిన్సిపాల్ టి.ప్రసాదరావు, పాఠశాల కమిటీ చైర్మన్ పి.ధనుంజయ రావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ జావను వారంలో మంగళ, గురు,శని వారాల్లో విద్యార్థులకు అందజేయడం జరుగుతుంది అని ప్రసాదరావు తెలిపారు. దీనివల్ల విద్యార్థులకు మరింత పోషకాహారం అందనుంది. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దళారీలను నమ్మి నకిలీ గుర్తింపు కార్డులు పొందవద్దు : డీపీఆర్ఓ సింగ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న నవరత్నాల్లో భాగంగా అందిస్తున్న కళాకారుల పింఛన్లకు అవసరమైన గుర్తింపు కార్డుల కొరకు దళారీలను నమ్మి మోసపోవద్దని జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బాలమాన్ సింగ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. గతంలో ఈ కార్యాలయం నుండి జారీచేసిన కార్డుల మాదిరిగానే కొందరు దళారీలు కళాకారుల వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలుచేసి నకిలీ గుర్తింపు కార్డులను తయారుచేస్తున్నట్లు ఈ కార్యాలయానికి సమాచారం అందిందన్నారు. ఇప్పటికే జలుమూరు, కొత్తూరు, నరసన్నపేట తదితర మండలాల పరిధిలో గల డప్పు, ఇతర కళారంగాలకు చెందిన కళాకారులు తమ పింఛన్ల విషయమై గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, వాటిని నకిలీ గుర్తింపు కార్డులుగా ఈ కార్యాలయం గుర్తించడం జరిగిందని వివరించారు. కళాకారులు తమ గుర్తింపు కార్డుల కొరకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, జిల్లా పర్యాటక అధికారి, పర్యాటక శాఖ, శ్రీకాకుళం వారి వద్ద నుండి దరఖాస్తులను పొంది పూరించిన దరఖాస్తుతో పాటు అవసరమైన ధృవీకరణ పత్రాలను జతచేసి జిల్లా పర్యాటక అధికారికి సమర్పించాలని సూచించారు. అటువంటి దరఖాస్తులను మాత్రమే జిల్లా కళాకారుల గుర్తింపు కార్డుల సమన్వయ కమిటీ ఆమోదంతో గుర్తింపు కార్డులు మంజూరు కాబడతాయని స్పష్టం చేసారు. కావున జిల్లాలో కొత్తగా గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలనే కళాకారులు ఈ విషయాన్ని గమనించి, నేరుగా దరఖాస్తులను జిల్లా పర్యాటక అధికారికి సమర్పించాలని, అంతేగాని మధ్య దళారీలను నమ్మి మోసపోవద్దని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

కష్టపడి పనిచేస్తే విజయం మనదే...

ఎమ్మెల్సీ విజయానికి సహకరించిన నాయకులకు అచ్చెన్నాయుడు అభినందనలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎన్నికలవలే కష్టపడి పనిచేస్తే వస్తున్న ఎన్నికల్లో మనమే విజయం సాధించి నారా చంద్రబాబు నాయుడున్ని ముఖ్యమంత్రి చేద్దామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన మంగళవారం నిమ్మాడతన క్యాంపు కార్యాలయంలో ఉన్నారని తెలుసుకున్న టీడీపీ నాయకులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి అచ్చెన్నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల టీడీపీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, వెలమల కామేశ్వరరావు, ఎస్. శ్రీనివాస్, టెక్కలి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజసత్యన్నారాయణలు అచ్చెన్నాయుడును కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్సీ వాపాడ చిరంజీవిని గెలిపించిన ప్రతీ కార్యకర్తకు, నాయకులకు ఆయన అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గొండు లక్ష్మణరావు, దేవాది సింహాద్రి, కోట సతోష్‌కుమార్, కోరాడ గోవిందరావు, బోయిన శ్రీనివాస్, కింజరాపు యువసేన తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నుంచి టీడీపీలోకి : టెక్కలి నియోజకవర్గంలోగల టెక్కలి మండలం బన్నువాడ

పంచాయతీ మోదుగువలస గ్రామానికి చెందిన వైకాపా నాయకులు విశ్రాంతి ఉపాధ్యాయులు బసవల మోహనరావు, విశ్రాంతి ఆర్మీ అధికారి తమిరి షణ్ముఖరావు, పోలాకి తిరుపతిరావు, శ్రీరాములు, హనుమంతు కృష్ణ, బసవల భీస్మారావు, పోలాకి సంపతిరావులను నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పార్టీ కండువ వేసి టీడీపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నారాయణవలస సంత వేలంపాట ఖరారు

రూ. 90,05000లకు దక్కించుకున్న యాళ్ళ రాము

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : జిల్లాలో అతిపెద్ద పశువుల సంత అయిన మండలంలోగల నారాయయణ వలస గురువారపు పశువుల సంత వేలం పాట మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుప్పిలి ఫణేంద్రకుమార్ ఆధ్వర్యంలో మండల ప్రత్యేకాధికారి మంద లోకనాథం అధ్యక్షతన నిర్వహించగా పెద్దదూగాం గ్రామానికి చెందిన యాళ్ళ రాము రూ. 90 లక్షల 5వేలు రూపాయిలకు పాటను సొంతం చేసుకున్నాడు. ఈ సంత వేలం పాటలో పట్ట ఈశ్వరమ్మ, వడాల ఆదిలక్ష్మి, యాళ్ళ రాము, తర్ర గణపతిలు పాల్గొన్నారు. మొదటిగా సర్కార్‌వారి పాట రూ. 57 లక్షలకు ప్రారంభంగా కాగా వడాల ఆదిలక్ష్మి రూ. 90లక్షలకు పాడగా.. అమె పై యాళ్ళ రాము మరో రూ. 5వేలు వేసి 90లక్షల 5వేలు రూపాయిలకు పాటను సొంతం చేసుకున్నారు. వచ్చే నెల ఏప్రిల్ 1 నుంచి వచ్చే యేదాది మర్చి 31వ తేదీవరకు ఈ వేలం పాట కాలపరిమతి ఉంటుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ షేక్‌మహ్మద్ అలీ, ఈఓపీఆర్‌డీ, మండల పరిషత్ సూపరెండెంట్ ఎస్. రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

లేగ దూడల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

విశాలాంధ్ర-ఎచ్చర్ల : లేగ దూడల సంరక్షణకు రైతులు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎం కిషోర్ అన్నారు. మండలంలోని జరజం గ్రామంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సకాలంలో టీకాలు, నట్టల నివారణ, లివర్ టానిక్ ను పట్టాలన్నారు. ఉత్తమ దూడల పెంపకం దారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిడి ఎం జగన్నాథం, ఏ డి ఆర్ ఆనందరావు, డిఎల్డిఏ సీఈవో ఎస్ మన్మథరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ డాక్టర్ వి రమణ, శరత్ చంద్ర ఎంపీటీసీ శీరపు శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి మయం.. పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయం..!

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యాలయం అవినీతి మయమైందని, కార్యాలయంలో లంచం ఇవ్వనిదే ఏ పని జరగదని, దీనికి తోడు అధికారుల చేతి వాటం అధికమైందని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీ పాలక వర్గం ఏర్పడక ముందు కొంత మంది మాజీ మున్సిపల్ నాయకులు చక్రం తిప్పిన తరువాత రెండేళ్ల క్రితం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఎన్నికైన నాటి నుంచి మున్సిపల్ ప్రజలకు అవినీతి రహిత పాలన అందించేందుకు కృషి చేస్తుంటే కొంత మంది అధికారుల వ్యవహార శైలి వలన తలనొప్పిగా తయారవుతోంది. పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఎతైనా భవనాలు నిర్మాణాలు జరుగుతున్నా వాటిపై దృష్టిసారించకుండా మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు భవన నిర్మాణాలు చేపడితే వారిని సవాలక్ష కొర్రీలతో నిలుపుదల చేస్తున్నారని, లంచాలు ఇవ్వనిదే ఇంటి నిర్మాణం ప్లాన్ అనుమతులు జరగవని ప్రచారంలో ఉంది. తప్పుడు బిల్లులు పెట్టి లక్షలాది రూపాయలు దొచుకుంటున్న వీరిని ప్రశ్నించేవారు లేకపోవడంతో ఇష్టానుసారంగా సిబ్బంది వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులే బినామీ కాంట్రాక్టర్లు పేరుతో పనులు చేపట్టి బిల్లులు వెంటవెంటనే చేయించుకుంటున్నారని, అవే అభివృద్ధి పనులు గుత్తేదారులు చేస్తే వారికి చుక్కలు చూపిస్తున్నారనే అపవాదు ఉంది. ఇప్పటికే మున్సిపల్ గుత్తేదారులకు కొట్లాది రూపాయలు బకాయిలున్నాయని, వాటిని చెల్లించేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పనులు చేసిన గుత్తేదారులకు బిల్లులు చెల్లించకుండా ఇటీవల పనులు చేసిన గుత్తేదారులకు లక్షలాది రూపాయలు బిల్లులు ఎలా చెల్లించారని, ఇటీవల చైర్మన్ బల్ల గిరిబాబు, ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నిస్తే వారు మీనమేషాలు లెక్క పెట్టినట్లు సమాచారం. చైర్మన్ బల్ల గిరిబాబు పలాసలో, రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కాశీబుగ్గలో నివాసం ఉండడంతో మున్సిపల్ అధికారులు చైర్మన్‌ను ప్రక్కను పెట్టి నేరుగా మంత్రినే ఆశ్రయిస్తుండడంతో అధికారుల ఆటలు ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా కొనసాగుతూ మున్సిపాలిటీ పరిపాలన కుంటు పడుతోందని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ఏడాది మున్సిపల్ కార్యాలయంపై ఎసిబి అధికారులు దాడులు చేయగా వారి వలలో చిరుద్యోగి చిక్కి బలి పశువు కాగా ఉన్నతాధికారి తప్పించుకోవడం జరిగిందని, ఉన్నతాధికారి సూచనల మేరకే తాను లంచం తీసుకున్నానని, ఎసిబికి చిరుద్యోగి చెప్పడం అప్పట్లో సంచలనం రేగింది. ఇంత జరిగినా తమకు రక్షించే వాడు ఉండగా మున్సిపాలిటీని భక్షిస్తామనే చందంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, అకౌంట్స్ అధికారులు తయారవ్వడం మున్సిపాలిటీ ప్రజలకు శాపంగా మారిందని పలువురు వాపోతున్నారు. స్వచ్ఛమైన పాలన అందించేందుకు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు కృషి చేస్తుంటే ఆయనకు అధికార గణం సహకరించకపోగా కొంత మంది పాలక వర్గ సభ్యులతో అధికారులు మిలాఖత్ అయి చైర్మన్ గిరిబాబుకు మచ్చ తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారనే అపవాదు ఉంది. ఇప్పటికైనా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో అధికారుల ప్రక్షాళన జరిగితే గాని ప్రజలకు అవినీతి లేని పాలన అందుతుందని లేకుంటే మున్సిపాలిటీ మురికి కూపంగా మారుతోందని పలువురు పేర్కొంటున్నారు.

అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత ప్రవర్తన మానుకోవాలి

- ప్రతిపక్ష సభ్యులు హుందాగా వ్యవహరించాలి
- కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాంపై ప్రతిపక్ష పార్టీ సభ్యులు అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నామని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ తెలిపారు. మంగళవారం స్తానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభలో అభివృద్ధిపై చర్చించాలే గానీ అవమానకరంగా ప్రవర్తించడం ప్రతిపక్ష టీడీపీకే చెల్లుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలో అతిపెద్ద బీసీ సామాజికవర్గానికి చెందిన స్పీకర్‌పై ఉద్దేశ్య పూర్వకంగా రెచ్చగొట్టేవిధంగా వెల్‌లోకి దూసుకుపోయి కరపత్రాలు విసరడం సమంజసమా అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు విధానాలకు పాల్పడుతున్న ప్రతిపక్ష టీడీపీకి వచ్చే 2024 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం తప్పదని హెచ్చరించారు. శాసన సభలో గందరగోళాన్ని సృష్టించి అభివృద్ధిపై చర్చించకుండా పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు కాళింగ సామాజికవర్గానికి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులను అడ్డుపెట్టుకొని జిల్లా విభేదాలు సృష్టిస్తున్నారని తిలక్ అన్నారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, టెక్కలి శాసన సభ సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు గతంలో మంత్రిగా చేసిన సమయంలోతన నియోజకవర్గంలో ఉన్న అతిపెద్ద ఆఫ్‌షోర్ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారని నిలదీశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆఫ్‌షోర్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఈ అభివృద్ధి ఆయనకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అలాగే టెక్కలి నియోజకవర్గంలో 62 బీటీ పనులు పనులు జరుగుతున్నాయని ఇది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. జిల్లాకు చెందిన టీడీపీ నాయకులు, బెందాళం అశోక్, కూన రవికుమార్ లు కాళింగ సామాజిక వర్గానికి చెందిన వీరు టీడీపీ చెప్పుడు మాటలు విని బురదజల్లుకోవడం మానుకోవాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరించారు. యువ నాయకులు నారాలోకేష్ అచ్చెన్నాయుడు, బెందాళం అశోక్‌లను పట్టించుకోవడం లేదని అందుకు చంద్రబాబు నాయుడు దగ్గర చేరి తాబేదారులుగా ప్రవర్తిన్నారని అన్నారు. బీసీ సామాజిక వర్గం తమ్మినేని సీతారాం పై అనుచిత వ్యాఖ్యలు, అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాగే కాళింగులపై దాడులు జరిగితే అచ్చెన్నాయుడును జిల్లాలో అడుగు పెట్టనీయమని హెచ్చరించారు. ఇలాగే సామాజిక వర్గాలను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తే వచ్చే ఎన్నికల్లో ఘోర వరాభవం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలాస మున్సిపల్ చైర్‌పర్సన్ బళ్లా గిరిబాబు, ఎచ్చెర్ల ఎంపీపీ ఎం. చిరంజీవి, సరుబుజ్జిలి ఎంపీపీ కెవీవీ సత్యన్నారాయణ, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ హేమసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

అడవుల రక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: ప్రపంచ అటవీ దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర ఆవరణలో నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కోఆర్డినేటర్ తాడేల లోకేశ్వర రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి.రమణ మూర్తి మాట్లాడుతూ, మొక్కలు ప్రాణ దాతలు అని, అడవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అడవుల ఆవశ్యకత గూర్చి సమాజంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చైతన్యం తేవాలని ఆయన సూచించారు. గ్రామ సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం మాట్లాడుతూ, అడవుల నరికివేత వలన అనేక పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కో ఆర్డినేటర్ తాడేల లోకేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజు సందర్భంగా ఒక మొక్క నాటి సంరక్షించాలని కోరారు. అడవుల పరిరక్షణ, పర్యావరణం, వాతావరణ మార్పుల పై నేషనల్ గ్రీన్ కోర్ వినూత్న కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నదని ఆయన వివరించారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్ద లక్ష్మయ్య, గ్రీన్ టీచర్ డి.ఉమా శంకర్, ఉపాధ్యాయులు పి.తిరుపతి రావు, బి.తాతా రావు, ఏ. వెంకట రెడ్డి, బి.లక్ష్మణ రావు, పి.ఎర్రయ్య,కె.త్రినాధ రావు, బాదాన రాజు, ఉమా దేవి, రమణమ్మ, విజయ లక్ష్మి, నాగమణి, కె.తవిటి రెడ్డి, ఏ. శంకర రావు, గోపాల రావు, సి.హెచ్. కృష్ణారావు పాల్గొన్నారు.

అందరి సహకారంతో వర్సిటీ అభివృద్ధి

వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అందరి సహకారంతో అభివృద్ధి బాటలో పయనిస్తున్నట్లు విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకట్రావు తెలిపారు. వర్సిటీలో ఉగాది సందర్భంగా డైరీ, క్యాలెండర్ ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ ప్రగతి వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధి వర్సిటీ డైరీ అద్దం పడుతుందని చెప్పారు. ఇప్పటికే వర్సిటీ నాక్ బి గ్రేడ్ ను సాధించిందని, ఏ ప్లస్ గ్రేడ్ సాధించేలా కృషి చేయాల్సి ఉందని చెప్పారు. వర్సిటీలో ఉపాధి అవకాశాలు ఉన్న పలు కొత్త కోర్సులను ప్రవేశపెట్టామన్నారు. అధిక అధ్యాపక సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల సమస్యలను అధిగమించి సత్ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. వర్సిటీలో బాలుర హాస్టల్ నిర్మాణం పూర్తయిందని, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఇంజనీరింగ్ సైన్స్ కళాశాలలో అధునాతన ల్యాబ్స్ ను అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. అల్ట్రా మోడ్రన్ కిచెన్, అధునాతన వ్యాయామశాల, ఆధునికరించిన లైబ్రరీ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిస్టార్ ప్రొఫెసర్ సిహెచ్ఎ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, డాక్టర్ ఎస్ ఉదయభాస్కర్, సిడిసిడి ప్రొఫెసర్ పీలా సుజాత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం అనురాధ, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కే స్వప్న వాహిని తదితరులు పాల్గొన్నారు.

శిధిలావస్థలో అగ్నిమాపక కేంద్రం

విశాలాంధ్ర-మందస: అత్యవసర విభాగాల్లో ఒకటై నటువంటి అగ్నిమాపక శాఖ సమస్యల వలయంలో కొట్టు మిట్టాడుతోంది. మందస అగ్ని మాపక శాఖ కార్యాలయం ప్రమాదపు అంచునకు చేరు కుంది. పూర్తిగా శిధిలమై కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. పురాతన భవనం కావడంతో పాటు సుమారు 14 ఏళ్లుగా ఎటువంటి మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో ఏ క్షణానైనా కూలిపోవే స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. దీంతో ఈ కార్యాలయంలో 16 మంది సిబ్బంది భయంభయంగా విధులు నిర్వర్తిస్తున్నారు. భవనం శ్లాబు పెచ్చులూడి పడుతుండడంతో పాటు గొడలు బీటలు వారి కూలేందుకు సిద్ధంగా ఉండడంతో బిక్కుబిక్కు మంటున్నారు. వర్షాల సమయంలో కార్యాలయంలోకి విపరీతంగా నీరు కారుతుండడంతో పాటు విలువైన సామాగ్రి, రికార్డులు తడిసిపోవే దుస్థితి నెలకొంది. మరోవైపు అగ్నిమాపక శకటం ఉంచేందుకు షెడ్డు కూడా లేకపోవడంతో వాహనం కూడా మరమ్మతులకు గురయ్యే స్థితికి చేరుకుంటుంది. దీనికి తోడు సిబ్బందికి గత ఏడాదిగా వేతనాలు అందకపోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు దృష్టిసారించి మందస అగ్నిమాపక శాఖకు కొత్త భవనాన్ని మంజూరు చేసి సిబ్బందికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రచార పత్రాలకు కోట్లు - ప్రశ్నాపత్రాలకు తూట్లు



విశాలాంధ్ర-సరుబుజ్జిలి : పాఠశాల విద్యార్థులపై పాలకుల సవతి ప్రేమ చూపిస్తున్నారని, విద్యకు పెద్దపేట అని చెప్పి నాడు నేడు పేరిట పాఠశాలలకు మహర్దశ తెచ్చామని పదేపదే గొప్పలు చెబుతున్న పాలకులకు, చేతల్లో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆమదాలవల అసెంబ్లీ జనసేన పార్టీ అభ్యర్థి పేడాడ రామ్మోహన్ తెలిపారు. పార్టీ ప్రచారానికి ప్రభుత్వ సొమ్ముతు నాణ్యమైన కరపత్రాలను ముద్రిస్తూ, నాణ్యత లేని ప్రశ్నపత్రాలు ముద్రిస్తున్నారని, కనీస నాణ్యత లేని ప్రశ్నపత్రాలలో అక్షరాలు సరిగా కనిపించక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజాధనాన్ని ప్రభుత్వ ఇలా దుర్వినియోగ చేసేందుకు మీకు ముఖ్యమంత్రిగా గెలిపంచారా...? అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు.

కొనసాగుతున్న ఆధార్ క్యాంప్‌లు

విశాలాంధ్ర-పోలాకి : ప్రతి పౌరుడు ఆధార్‌ను మార్పులు చేర్పులు చేసేందుకు ఆధార్ క్యాంపు లు కొనసాగుతున్నాయి. మంగళవారం ప్రియాగ్రహారం సచివాలయం లో ఆధార్ క్యాంపును ప్రజలు వినియోగించికుంటున్నారు. మార్పులు చేర్పులు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం సోమవారం నుంచి 5 రోజుల పాటు ప్రత్యేక క్యాంప్‌ను నిర్వహిస్తుంది. ఆధార్ సేవలు అందుబాటులో ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ నెల 20,27,28,29 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు నిప్వహించనున్నట్లు మండల పరిషత్ అధికారి ఎమ్.ఈశ్వరరావు తెలిపారు. నూతన జిల్లాల వారీగా ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

డా.చల్ల కృషికి శ్రీకాకుళం ప్రెస్‌క్లబ్ సన్మానం

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక సంపత్ సాయి ఆసుపత్రి వైద్యాధికారిణి డా.చల్ల కృషికి మంగళవారం శ్రీకాకుళం ప్రెస్‌క్లబ్ (ఎపియుడబ్ల్యుజేఎఫ్) ఘనంగా సన్మానం చేసింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, కొంక్యాన వేణుగోపాలరావు మాట్లా డుతూ ఇటీవల జలుమూరు మండలం దోమనా పల్లి గ్రామానికి చెందిన జి.రమణమ్మ అనే మహిళకు శస్త్ర చికిత్స చేసినపుడు డా.కృషి స్వయంగా తన రక్తాన్ని దానం చేసి, మానవత్వం చాటుకున్నారని తెలిపారు. ఈ విషయాన్ని తెలుసు కున్న ప్రెస్ క్లబ్ ప్రతినిధులు డా.కృషికి సన్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు, జోగినాయుడు, యుగంధర్, సీనియర్ జర్నలిస్టులు, సదాశివుని కృష్ణ, ఏ.కృష్ణ, మణి, రాజు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే సక్రమంగా చేపట్టాలి

సంయుక్త కలెక్టర్ నవీన్

విశాలాంధ్ర-శ్రీకకుళం : జిల్లాలో చేపడుతున్న రీసర్వే పనులను సక్రమంగా చేపట్టాలని సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రెండో విడత రీసర్వే పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న రెండో విడత రీసర్వే పనులు మరింత వేగవంతం కావాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన రీసర్వేలోని అవకతవకలను మరోమారు పరిశీలించుకుని నాలుగు రోజుల్లో సరి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన రీసర్వేలో ఉన్న లోటు పాట్లను గమనించి ఇకపై ఎటువంటి లోపాలు తలెత్తకుండా ఉండేలా చూసుకోవాలని హెచ్చరించారు. రీసర్వే పనులు నత్త నడకన నడుస్తున్న మండలాల్లో సర్వేయర్లు వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల సర్వేయర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ప్రాజెక్ట్ పనులను సబ్ కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-పాతపట్నం : అమ్మవారి గుడి కాలనీ వద్ద ఉద్దానం మంచినీటి ప్రాజెక్టును మంగళవారం టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి పరిశీలించారు. ఆయనతోపాటు తహసిల్దార్ కె రవిచంద్ర, ఎస్ఐ ఎన్ కామేశ్వరరావు తో పాటు కాంట్రాక్టర్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

పోసనపక్వాడ కార్యక్రమాలు పక్కాగా నిర్వహించండి

విశాలాంధ్ర-హిరమండలం: పోసన పక్వాడ కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని కొత్తూరు ఐసీడీఎస్ పివో వి విమల రాణి కోరారు. మంగళవారం హిరమండలం లోని సుభాలయా ఆర్ అండ్ ఆర్ కమ్యూనిటీ హాల్ లో అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు పోసన పక్వాడ అని 15 రోజుల కార్యక్రమంతో పంచాయతీ స్థాయిలో అంగన్వాడీ కేంద్రాల స్థాయిలో సచివాలయం స్థాయిలో బ్లాక్ లెవెల్ లో జిల్లా లెవెల్ లో కూడా ఈ 15 రోజులు కార్యక్రమాలు ఉన్నాయని ఇవి 20వ తేదీ నుండి ఏప్రిల్ మూడో తేదీ వరకు జరుగుతుంది. దీంట్లో ముఖ్యంగా మనకి ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమం ఈరోజు మిల్లెట్ తో ఎలాంటి ఆహారాన్ని ఏ విధంగా న్యూట్రిషన్ తయారు చేసుకోవాలి. దీని ఆవశ్యకత కోసము చెప్పాలి అలాగే 23వ తేదీ అనేది పోషకాహార నిపుణులు ఎవరైనా డాక్టర్స్ తో సైన్స్ కళాశాల లెక్చరర్ తో కూడా మనం క్లాసులు పిల్లలకి క్లాసులో ఇప్పించి ఆరోగ్యమైన ఆహార పద్ధతిలో వాళ్ళు అలవాటు చేసుకునే రీతిలో అలాగే మినుములు యొక్క ప్రాముఖ్యతను కూడా తెలియజేస్తూ పిల్లలకు వాళ్ళకి ఆ వయసులో పిల్లల వయసుకు తగ్గ బరువు వైశ్యకతగా ఎత్తుకు తగ్గ బరువు ఉన్న పిల్లల్ని అలాంటి పరిస్థితుల్లో లేని పిల్లలను అంటే మాల్ న్యూట్రిషన్ పిల్లలు ఉంటారు వీళ్ళని ఎక్కువగా ఆ తల్లికి ఎక్కువగా అవగాహన కల్పించడం వేళ్లలో ఎక్కువగా అవగాహన కల్పించడానికి మన ఎస్ఎస్సి గ్రూప్స్‌తో వాల్ మీటింగ్ పెట్టేటప్పుడు ఆ తల్లిని కూడా అవగాహన కల్పించడంలో కొంతవరకు మనం సఫలీకృతం అవుతామండి అలాగే వంటకాలు ప్రదర్శన దీని ఉద్దేశం అంటే మిల్లెట్స్ తో గాని మినుములతో గాని ఎక్కువగా వంటకాలు తయారుచేసి రకరకాలుగా ప్రతిరోజు ఇడ్లీ తినాలంటే బోర్ కొడుతుంది అదే పిండితో గారెలు గా చేసుకొని రొట్టెలుగా చేసుకోవడం రకరకాలుగా చేసుకోవడం వైవిధ్యం ఉన్న ఆహార పదార్థాన్ని వండి చూపించడము ఆ వంటలలో తల్లులకు అవగాహన కల్పించడం కొర్రలు రాగులు ఇలాంటి వాటిని ఎక్కువగా ఉపయోగించడం ఓన్లీ రైస్ కాకుండా వీటిని కూడా ఉపయోగిస్తే వీళ్ళలో ఉన్న సూక్ష్మ పోషకాలు కూడా మన శరీర అభివృద్ధికి ఉపయోగపడతాయి ఆరోగ్య బాలలో పోటీలు నిర్వహించడము లో వారికి బహుమతులు ఇవ్వడం స్థానికంగా ఎన్నికైన సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు తో కూడిన కీలక ముఖ్యంశాలు ముగింపు అని వివరించారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-మందస : మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మహేంద్ర చైతన్య రైతు సంఘం నాయకులు బెస్తా కామేశ్వరరావు, వెంకటరావులు అన్నారు. ఈ మేరకు మందస తహశీల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సమస్యలను గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఒక్క సమస్య కూడా నెరవేరనందుకు సిగ్గుపడుతున్నామని అన్నారు. రైతుల పంట పొలాలకు సాగునీరు అందించే ఇరిగేషన్‌కు సంబంధించిన కాలువలు, మదుములు మరమ్మతులు చేపట్టించే బాధ్యత అధికారులపై ఉందని, ఆ దిశగా వారు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం రైతులకు సున్నా వడ్డీ రుణాలు అందజేస్తామని చెబుతూ వారి వద్ద వడ్డీలు వసూలు చేస్తున్నారని, ఈ విషయమై అధికారులను ప్రశ్నిస్తే తిరిగి రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పి మూడేళ్లు అయినా జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా, ఈ క్రాప్ట్, నమోదు చేయడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వలన చాలా మంది రైతులకు నష్టం జరిగిందని, ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే వడ్డీ రాయితీని 2శాతానికి బదులుగా 1.5శాతం తగ్గించినందుకు రైతులకు చాలా నష్టం జరుగుతుందని, గతంలో ఇచ్చిన మాధిరిగా 2శాతం రాయితీని కొనసాగించాలని కోరారు. జీడి పిక్కల పంటల కాలం వచ్చిందని, దళారుల బారీ నుంచి రైతులను కాపాడాలని, రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రభుత్వం రేటును జీడిపిక్కలను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంక్ అధికారులతో రైతు సంఘం నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి పంట రుణాలపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో జగన్నాథ్ బెహరా, డొక్కరి నారాయణరావు, కొర్ల హేమారావు చౌదరిలు ఉన్నారు.

గూడుకోల్పోయిన అభాగ్యురాలికి అండగా జనసేన

- నియోజకవర్గం జనసేన నాయకులు కొత్తకోట నాగేంద్ర

విశాలాంధ్ర-బూర్జ : మండలంలోని సింగన్నపాలెం గ్రామానికి చెందిన సూరపు అప్పమ్మ దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి గూడును కోల్పోయింది. విషయం తెలుసుకున్న ఆమదాలవలస నియోజకవర్గం జనసేన నాయకులు కొత్తకోట నాగేంద్ర ఆధ్వర్యంలో ఇళ్ళు కోల్పోయి రోడ్డున పడ్డ వృద్ధురాలి ఘటనా స్థలానికి వెళ్ళి ఇంటి నిర్మాణానికి కొంత సిమెంటును, పదివేల రూపాయల నగదును అందజేశారు. నాగేంద్ర మాట్లాడుతూ పేదల ఓట్లతో పదవులు అనుభవిస్తున్న వైసీపీ నాయకులకు పేదలకు కష్టాలు మాత్రం పట్టడం లేదని ఎద్దేవా చేశారు.వైసీపీ ప్రభుత్వం చూసీచూడనట్టు వ్యవహరించడం అత్యంత బాధాకరమని వాపోయారు.అగ్నిప్రమాదం సంభవించి నిరుపేద వృద్ధురాలు రోడ్డునపడి నెలరోజువుతున్నా వైసీపీ నేతలకు కనపడక పోవడం శోచనీయమని ధ్వజమెత్తారు. పేదల అభ్యున్నతి జనసేన పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఎక్కడ ఆపద కలిగినా అక్కడ జనసేన ముందుంటుందని అన్నారు.జనసేన పార్టీ తరఫున ప్రమాద బాధితురాలి ఇంటినిర్మాణానికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి విక్రమ్, కోరుకొండ మల్లేశ్వర రావు, కొల్ల జైరాం తులగాపు మౌళీ,జగ్గారావు,శ్రీనివాస్ మాస్టారు,యోగి,నరేష్, తిరుపతి , గేదెల వాసు, సంగం నాయుడు, రమేష్, అనంత్ తదితర జనసైనికులు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గౌరవ సభలో దాడి చేయడం ఆంధ్ర రాష్ట్రానికి చీకటి రోజు

అంబేద్కర్ విగ్రహానికి వినతి అందజేసిన దేశం నాయకులు

విశాలాంధ్ర-కవిటి : శాసనసభను కౌరవ సభగా మార్చి దళిత శాసనసభ్యుడు పై దాడికి పాల్పడటం ఆంధ్ర రాష్ట్రానికి చీకటి రోజు సంతరించుకుందని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రమైన కవిటి మూడు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శాసనసభలో దళిత శాసనసభ్యుడు పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గౌరవ సభకు అధిపతి అయిన స్పీకర్ నిరంకుశ వైఖరి పట్ల తెలుగుదేశం పార్టీ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తుందని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఓటమి పరాభావాన్ని జీర్ణించుకోలేక చట్టసభలో దళిత ఎమ్మెల్యే పై మిగతా ఎమ్మెల్యేలపై దాడి చేయడం ఆంధ్ర రాష్ట్రానికి చీకటి రోజు గా చెప్పుకోవచ్చు అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎంతో గౌరవంగా ఉన్న శాసనసభ స్పీకర్ గౌరవాన్ని అధికార ప్రభుత్వం కాలరాశిందని మండిపడ్డారు.జీవో నెంబర్ వన్ రద్దు చేయించాలని కవిటి మండలం తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పొందల కృష్ణారావు,బి రమేష్ ,ఎస్వీ రమణ,సంతోష్ పట్నాయక్,మణి చంద్ర ప్రకాష్,బాసుదేవ రౌలో, తిరుమల,చిన్న బాబు,పుల్లట రాజు,రంగా రౌలో పుల్లట సంతోష్ తో పాటు పలువురు తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రా స్వాభిమాన వేడుకలు



విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : బిలాయిలో నిర్వహిస్తున్న ఆంధ్రా స్వాభిమాన అసొసియేషన్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు కర్రి ఉమాశంకరరావు తెలిపారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ పార్కు సెక్టారు బిలాయిలో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రతి తెలుగువారు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధి పనుల తనిఖీ



విశాలాంధ్ర-జలుమూరు : ఉపాధి హామీ పథకంలో భాగంగా పనుల్లో వేతనదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఏపీడీ శైలజ సూచించారు. జలుమూరు మండలం బసివాడ గ్రామంలో జరుగుతున్న చెరువు పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఈ మూడు రోజులు వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ రానున్న పనిదినాల్లో ప్రతి ప్రాంతంలో కూలీలకు తాగునీరు, టెంట్లు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఓఆర్ఎల్ అందుబాటులో ఉంచాలన్నారు.

సందేశాన్నిచ్చిన 'విద్యార్థి మేలుకో' బుర్రకథ



విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బోయితపుట్టుగ శ్రీ గాయత్రి స్కూల్లో బి గొనపపుట్టుగ గ్రామానికి చెందిన బాలక లోకనాథం బుర్రకథ బృందం ప్రదర్శించిన విద్యార్థి మేలుకో బుర్రకథ విద్యార్థులకు మంచి సందేశాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి జీవితం, మంచి అలవాట్లు, క్రమశిక్షణ, మొక్కలు, సెల్ఫోన్ వాడకం, మరుగుదొడ్ల వినియోగం, ట్రాఫిక్ రూల్స్ పాటించడం, పెద్దలను గౌరవించడం, తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం, సమాజంలో మంచి నడవడిక, జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, లక్ష్య సాధన దిశగా పయనించడం వంటి అంశాలతో కూడిన మంచి సందేశంతో బుర్రకథ రూపంలో ప్రదర్శించారు. అనంతరం పాఠశాల సిబ్బంది కళాకారులకు శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన అధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని పెద్ద మెలియావుట్టుగ,డొంకవుట్టుగ గ్రామంలలో జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇచ్చాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దాసరి రాజు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం లో సుమారుగా 300 మందికి పైగా కిడ్నీ సమస్యలు,గుండెకు సంబంధించిన సమస్యలు,కీళ్ల నొప్పులు అన్ని సాధారణ వ్యాధులకు అనుభవజ్ఞులైన వైద్య బృందంతో పరీక్షించి అవసరమైన వారికి ముఖ్య అతిథిగా నియోజక వర్గ జనసేన నాయకులు లోల్ల రాజేష్ పాల్గొని ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మారుమూల ప్రాంతమైన మెలియాపుట్టుగ గ్రామంలో కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులకు, జనసేన పార్టీ నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బైపల్లి ఈశ్వరరావు, శారదా ఈశ్వరరావు, ఐటీ వింగ్ కో ఆర్డినేటర్ కాళ్ళ దాలయ్య,జనసేన నాయకులు మన్మధ రావు,రోకళ్ళ భాస్కర్, సురేష్, రాజశేఖర్,బడే రాజు,శివ బెహారా, మోహన్, మెలియాపుట్టుగ జనసైనికులు శ్రీను, శంకర్, మోహన్, కోదండ, ఆనంద్, వాసు, ధనుంజయ, బొనమాలి, ఖఘుపతి, హరీష్, గౌతమ్, తిరుపతి, రాము, భాస్కర్, దివాకర్, ఈశ్వర్ రావు,తలగాన, జైకృష్ణ, చుడామణి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణి స్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలు

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల వద్ద మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ తెలుగు సాంప్రదాయం ఉట్టుపడేలా వస్త్రధారణ తో ఉగాది పచ్చడి తయారు చేస్తూ హడావిడిగా పండగ వాతావరణంలో గడిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళ్యాణి విద్యా సంస్థల కరస్పాండెంట్ లోల్ల రాజేష్ పాల్గొని విద్యార్థులకు ఉగాది విశిష్టత గురించి తెలియ జేశారు. తెలుగు నూతన సంవత్సరము యొక్క ప్రాముఖ్యతను ప్రిన్సిపల్ బిందు మాధవి విద్యార్థులకు తెలియజేశారు. ముందుగా నూతన సంవత్సర గ్రీటింగును కరస్పాండెంట్ రాజేష్ కి విద్యార్థులు అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఉగాది పచ్చడి, మిఠాయిలు పంచుకుంటూ ఒకరు ఒకరు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా లోతుగెడ్డ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కొత్తూరు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తూరువైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వర ప్రసాద్ రావు నాయుడు పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఇక్కడ ఆయన అభిమా నులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు, ముందుగా లోతుగెడ్డ కెంప్ ఆఫీస్ నుండి మోటార్ బైక్ ర్యాలీగా సాగి కొత్తూరు స్థానిక నాలుగు రోడ్ల కూడలి మిదిగా బయ్యాల వారి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభా స్థలికి చేరుకున్నాయారు. అక్కడ అభిమానులు, పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు కొత్తూరు, పాతపట్నం, హిరమండలం, ఎల్.ఎన్ పెట, మెలియపుట్టిల నుండి పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్లు, పార్టీ నాయుకులు మధ్య కేక్ కట్ చేసి అందరి అభిమానులను ఆయన అందుకున్నారు. అనంతరం బారి ఎత్తున విందు ఏర్పాటు చెసారు. అంతకుముందు స్థానిక ప్రభుత్వ హాస్పటల్‌లో రోగులకు పళ్ళు, రొట్టలను లోతుగెడ్డ పంపిణీ చేశారు.

కనీస వేతనాలు అందేలా చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-నందిగాం : ఉపాధిహామీ పని వేతన దారులకు కనీస వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని నందిగాం మండల ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామాల్లో పేర్లు అసిస్టెంట్లు నోట్లు సమన్వయపరచుకునే వేతనదారులకు ప్రభుత్వ నిబంధనలు మేరకు కనీస వేతనం మందేలా చూడాలని అన్నారు ఈ సమావేశంలో ఎంపీడీవో హెచ్ వి రమణ మూర్తి ఏపీవో నాగరాజు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన సోషల్ ఆడిట్ ప్రజావేదిక

విశాలాంధ్ర-పొందూరు : మండల కేంద్రంలో మంగళ వారం ఉపాధిపనులపై సోషల్ ఆడిట్ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 23 పంచాయతీల పరిధిలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధిహామీ పనులు, ఎస్ఆర్తోస్ఈజీఎస్ నిధులతో జరిగే పీఆర్ ఆర్డబ్ల్యూఎస్. సామాజికి పించనులు మొదలగువాటిపై గ్రామాలలో, క్షేత్రస్థాయిలో చేసిన ఆడిట్ ఆధారంగా డ్వామా పీడీ జీవి చిట్టిరాజు ఆధ్వర్యంలో ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధినిధులతో మండలంలో 469 పనులకు గాను మెటీరియల్ కాంపొనెంట్ క్రింద రూ. 17 లక్షల 5440. వేతనాలు క్రింద రూ7కోట్ల 69 లోల 21 వేల 29 మొత్తంగా రూ 7. ఉపాధి నిధులతో 53 పీఆర్ పనులకు రూ 1.80.38,316, 7 ఏపీ డబ్ల్యూఐడీసీ పనులకుగాను రూ. 19,47.507, 2 ఆర్ డబ్ల్యూఎస్ దళ్ళిపేట గ్రామంలో మతిచెందిన వ్యక్తి ఖాతాకు రెండు పనిదినాలు వేతనం జమకావడంపై సంభందిత కంప్యూటర్ ఆపరేటర్పై ఆగ్రహం వ్యక్తం చేసారు. మండలంలో ఖాళీగా ఉన్న 6 ఉపాది పీల్డు అసిస్టెంట్ల ల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాని, జెడ్పీటీసీ లోలుగు కాం తారావు, ఎంపీడీవో హరిహరరావు. మండల వైసీపీ అధ్యక్షులు రమేష్, వివిధ గ్రామాలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా దళితులపై దాడులు ఖండిస్తూ విజయవాడ ధర్నా చౌక్ దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దళిత కుల పోరాట సమితి కేవిపిఎస్, మరికొన్ని ప్రజా సంఘాలు మద్దతు లభించింది. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బుట్టిరాయప్ప, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాళయ్య, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంనాయుడును కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం నాయకులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు ను కలిశారు.. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీడి భీమారావు ఆధ్వర్యంలో, మూలపేట, లింగుడు, పాలనాయుడు పేట గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థినికి అస్వస్థత

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మెళియాపుట్టి మండలంలోని పెద్దమడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థినికి తన తోటి విద్యార్థినీలు తరగతి గదిలో పలు మాటలు అనడంతో మనస్థాపానికి గురైన విద్యార్థిని ఐరెన్ మాత్రలు మోతాదుకు మించి మింగడం తో సోమవారం అస్వస్థతకు గురైనట్టు తెలుస్తుంది. దీంతో బాలిక విషయాన్ని గమనించిన తోటి విద్యార్థినీలు సమాచారంను ఉపాధ్యాయులకు తెలియజేయగా తొలుత స్థానికంగా గల ఆర్ఎంపీ వైద్యునికి చూపించిన అనంతరం తల్లిదండ్రులకు సమాచారంను అందివ్వడంతో తల్లిదండ్రులు పర్లాకిమిడిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత బాలిక ఆరోగ్యం కొంత కుదుట పడిన పిమ్మట బాలికను తల్లిదండ్రులు వారి ఇంటికి తీసుకు వెళ్ళినట్టు తెలుస్తుంది. అయితే ప్రస్తుతం బాలిక ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు తెలుస్తుంది. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటువంటి సంఘటనలు గతంలో సైతం పలుమార్లు జరిగినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ సంబంధిత అధికారులు ఆశ్రమ పాఠశాలల పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజానీకం కోరుతున్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-జలుమూరు : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు కేజీబీవీ ఎస్ఓ శారద తెలిపారు. 6, 7, 8 తరగతిలో మిగులు సీట్లు భర్తీ కోసం ఆసక్తి ఉన్న విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 27వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

ఒడిశా మద్యం పట్టివేత

విశాలాంధ్ర-మెళియాపుట్టి : వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో భాగంగా ఒడిశా నుంచి మద్యంను తేస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్టు స్థానిక మెళియాపుట్టి ఎస్సై రాజేష్ తెలిపారు. మంగళవారం నాడు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం రాత్రి ఒడిశా నుంచి పట్టుపురం గ్రామానికి చెందిన వ్యక్తి సుమారు 12 ఒడిశా మద్యం బాటిల్స్ తరలిస్తుండగా పట్టుపురం కూడలిలో రాత్రి వాహనాలను సాధారణ తనిఖీలు చేపడుతన్న క్రమంలో పట్టుకున్నామన్నారు. అనంతరం ఆయన పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని జగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విధులు చేపడుతున్న హిందీ ఉపాధ్యాయుడు దిక్కల వెంకటరమణమూర్తి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు విద్య సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు అట్టలు, పెన్నులు వైస్ ఎంపీపీ పూడి నేతాజీ స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,గ్రామస్తులు పూడి వెంకటేశ్వరరావు,పి ఎం సి చైర్మన్ బావన నూకరాజు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీలమణి దుర్గ అమ్మవారి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-పాతపట్నం : దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం పంచాయతీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి దేవస్థానం నందు గల ధర్మ హుండీలను దేవదాయ శాఖ అధికారులు, ఆలయ చైర్మన్, మరియు ధర్మ కర్తలు, భక్తుల సమక్షములో తే. 24-03-2022 ది శుక్రవారం ఉదయం 10-00 గంటలకు తెరచి లెక్కించబడును అలాగే శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము, పాతపట్నం. వారు హుండీ మద్యహ్నం 3-00 గంటలకు తెరచి లెక్కించుట జరుగును. కావునా ఆసక్తిగల భక్తులు డ్రస్ కోడ్ పాటించి లెక్కింపునకు హాజరు కాగలరని కోరడమైనది.

వైసీపీ ఆధ్వర్యంలో బ్లాక్ డే

విశాలాంధ్ర-పలాస : రాజ్యాంగానికి విరుద్ధంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవహరిస్తున్నారని, తెలుగుదేశం పార్టీకి చెందిన దళిత ఎమ్మెల్యే ద్వారా శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారాంపై దాడికి యత్నించడం బాధాకరమని వైసీపీ నాయకులు భవానీ, బొర క్రిష్ణారావు, మీసాల సురేష్, దుర్గాశంకర్ పండాలు అన్నారు. రాష్ట్ర వైసీపీ పార్టీ పిలుపు మేరకు మంగళవారం కాశీబుగ్గ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా స్పీకర్ పోడియం వద్దకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆ పార్టీకి చెందిన దళిత ఎమ్మెల్యేలు, స్పీకరు సీతారాంపై దాడి చేస్తారనే ఉద్దేశంతో వైసీపీ పార్టీకి చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు ఆయనకు రక్షణగా ఉండగా వైసీపీ వారే టీడీపీ వారిపై దాడి చేశారనే ప్రచారం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో గౌరీ త్యాడి, మందస ఎంపివి డొక్కరి దానయ్య, గూన మన్మధరావు, దున్న సత్యం, ఉర్నాల అప్పలరాజు, అంబటి ఆనందరావు, శిష్టి గోపి, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, గుజ్జు జోగారావు, దువ్వాడ మధుకేశవరావు, పుక్కళ్ల గురయ్యానాయుడు, బోనెల రాము, జోగి సతీష్, నెయ్యిల భగీరధిలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-సోంపేట : మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని సామాజిక మాధ్యమ వినియోగాన్ని బాగా తగ్గించాలని, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలను పూర్తిగా వ్యతిరేకించాలని పోలీస్‌శాఖకు చెందిన స్ఫూర్తి కళాబృందం విద్యార్థులకు అవగాహన కల్పించింది. ఈ మండలం జింకిభద్ర ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు కళాబృందంగా ఏర్పడి గుడ్‌టచ్, బ్యాడ్‌టాక్‌లపై అవగాహన కల్పిస్తూ మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలు, సోషల్ మీడియా అతిగా వాడకం వల్ల కలిగే అనర్థాల గూర్చి వివరించారు. ఈ బృందంలో జీవరత్నం, సత్యరాజు, రవి, జంగమయ్య, మురళి, అనూష, మోహిని, కుసుమలత తదితరులు పాల్గొన్నట్లు పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్ తెలిపారు.

మూల్యాంకన రుసుము విడుదల

విశాలాంధ్ర-ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థుల సెమిస్టర్ పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో పాల్గొన్న అధ్యాపకులకు రుసుము 54,16,256 రూపాయలు విడుదల చేసినట్లు వర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ సిహెచ్ ఏ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (శ్రీకాకుళం), జిసిఎస్ఆర్ కళాశాల (రాజాం), గాయత్రి కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్మెంట్ (మనసబుపేట), ప్రభుత్వ డిగ్రీ కళాశాల (టెక్కలి) కేంద్రాలుగా డిగ్రీ 1, 3, 4, 6 సెమిస్టర్‌ల పరీక్ష పేపర్ల మూల్యాంకనం నిర్వహించామన్నారు.

ఎమ్మెల్సీ నర్తుకి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-కవిటి: శ్రీకాకుళం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికైన నర్తు రామారావు కు ఇచ్ఛాపురం నియోజకవర్గం ఏపీ వి ఎస్ జి ఏ కొత్త పుట్టుగ ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో యూనియన్ సభ్యులు కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ ఉద్యోగులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందండి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో టెక్కలి, పలాస డివిజన్ కోఆర్డినేటర్ పొల్లయి అశోక్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ జై కృష్ణ, ఇచ్ఛాపురం, కంచిలి మండల అధ్యక్షులు హరిచంద్ర, కొల్లి వాసు, పూర్ణ చంద్ర, లోల్ల విజయ్, శేష రావు, రమేష్, కోటేష్, సళ్ళ ప్రవీణ్ కుమార్. సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావుకు బెంతో ఒరియ కులం తరుపున పిఎసిఎస్ చైర్మన్ దేవరాజు సాహు, నాయకులు, కుల సర్పంచులు, ఎంపీటీసీలు, యువత దుస్సాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

ఈ నంబర్లు గుర్తు పెట్టుకోండి

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో రవికుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ.. ఏ గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. త్వరగా మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటు మన్నారు. సమస్య ఉంటే మత్స్యశాఖ అసిస్టెంటు అధికారి 944013 7660, బోర్ మెకానిక్ అమర్, చిరంజీవి 9492297731, 9985736521లో సంప్రదించాలన్నారు.

కవిత్వం... ప్రాకృతిక స్వరూపం



విశాలాంధ్ర-నరసన్నపేట : కవిత్వం ప్రాకృతిక స్వరూపమని, వివిధ కళలను తనతో వ్యక్తీకరిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత అన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కవిత్వం పసిపిల్లల నుండి వయోధికుల వరకూ రంజింప చేస్తుందని, మానవుడు సాహిత్య పఠనం ద్వారా మాత్రమే పరిపూర్ణుడవుతాడని తెలిపారు. అనంతరం కళాశాలలో ప్రపంచ అటవీ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్, డా.లత మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించటంలో అడవులు ముఖ్య పాత్ర వహిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విధ్యార్ధులతో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎం.శాంతిహేమ్, అధ్యాపకులు, డా.రవికుమార్, పి.అన్నాజీరావు, ఎస్.పరమేశ్వరరావు, ఏ.పవిత్ర, ఎం.హారిక, పి.శ్రీవిద్య, పి.ధిల్లీశ్వరరావు, పి.త్రినాధరావు, పిసిహెచ్.వేంకటేశ్వరరావు, కె.రెయ్యమ్మ, కె.కృష్ణవేణి, వి.అనూష, జె.మనీష్ తదితరులు పాల్గొన్నారు.

పి.శాసనంలో ఉచిత రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కంచిలి : మండలంలోని పి శాసనం గ్రామంలో మంగళవారం ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 92వ వర్ధంతి పురస్కరించుకుని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్ లక్ష్మీనారాయణ, కే గోపి, ఏ లోకనాథం, వేణు, ఈశ్వర్, హేమరాజు, కే పద్మారావు, లక్ష్మణ్, వినోద్, కుర్మా రావు తదితరులు పాల్గొని సేవలు అందించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అవకాశం మేర రక్తదానం చేసి, ఆపద సమయాల్లో ప్రాణాలను కాపాడే దాతలుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీచేసారు. శోభకృత్ అంటే చాలా శోభను కలిగించేదని, కావున ఈ ఏడాదంతా జిల్లా ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని కలెక్టర్ తెలిపారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో సిరిసంపదలు, ఆనందాలు వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ పండుగను ప్రజలందరూ సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

బాలికల చదువుతో అన్ని రంగాల్లోనూ ముందడుగు

విశాలాంధ్ర-అనంతగిరి : బాలికలు విద్యారంగంలో రాణిస్తే అనుగుణంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారని అనంతగిరి ఎంపీపీ శ్శెట్టి నీలవేణి అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం టోకూరు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడి స్థాయి నుంచి బాలామృతం, సంపూర్ణ పోషక వంటి కిట్లను అందిస్తూ నేడు పాఠశాల విద్యార్థులకు రాగి మాల్ట్ లను అందజేస్తున్నారని ఆమె పేర్కొన్నారు .విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. ప్రస్తుతం మహిళలకు అన్నీ రంగాల్లోనూ సమాన ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నేపథ్యంలో వాటిని వినియోగించుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి మరియు స్త్రీ శిసు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిని ఎస్ సూర్యలక్ష్మి సిడిపిఓ సంతోషి కుమారి సూపర్వైజర్లు గంగాభవాని శాంతిప్రియ, మాన్సీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణిలి ఉపాధ్యాయులు సూర్యకాంతం ఉమామహేశ్వరిలి బేటీ నాగేశ్వరరావు జడ్పిటిసి సభ్యులు దీసరి గంగరాజు టోకూరు సర్పంచ్ కిల్లో మోసియా ఎంపీటీసీ సభ్యురాలు సారా రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

విధ్యార్థులకు గ్లాసులు పంపిణీ చేసిన 'లయన్స్ క్లబ్'

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఎంపిపి, ఆరంగి మురళీధర్ చేతులమీదుగా విధ్యార్థులకు 400 గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మురళీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, వైఎస్.జగన్మోహన్‌రెడ్డి విధ్యార్థులకు పోషక విలువలు కల్గిన ఆహారాన్ని అందించటంలో భాగంగా రాగిజావ, బెల్లాన్ని అందించారని, దీనిని దృష్టిలో పెట్టుకొని లయన్స్ క్లబ్ ప్రతినిధులు విధ్యార్థులకు గ్లాసులు పంపిణీ చేయటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణ, ఎంపిటిసి, రాజేశ్వరరావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్, ఎంజిఎస్ రామచంద్రరావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, చింతు రామారావు, సదాశివుని కృష్ణ, బోయిన బాలకృష్ణ, వూణ్ణ రంగనాథ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిహెచ్.వెంకటరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

బడి పిల్లల మెనూలో రాగి జావ

విశాలాంధ్ర-కూనవరం : పాఠశాల విద్యార్థుల మెనూలో కొత్తగా రాగిజావను ప్రభుత్వం జత చేసిందని ఎంతో పౌష్టిక విలువలు కలిగిఉన్న రాగి జావను పిల్లలకు అందించడం చాలా సంతోషకరమైన విషయమని కూనవరం జడ్పిటిసి గుజ్జా విజయ ఎంపీపీ పాయం రంగమ్మ అభిప్రాయపడ్డారు మంగళవారం మద్రిగూడెం కొండరాజుపేట పల్లూరు తదితర పాఠశాలల్లో రాగిజావ కార్యక్రమాన్ని వారు లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు